76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

రాజధాని వార్తలు దినపత్రికలో
పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వటైజ్‌మెంట్
ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన
జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
ఏపీలో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద వైద్యులు,
సంతానరాహిత్య సమస్యలకు
సంప్రదించండి
ph : 90329 90138, 93939 90138
email :dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
Visakhapatnam

అమరావతి సంపుటి : 4 సంచిక 12, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 10 - ఆదివారం 16 డిసెంబర్, 2018

వివరాలు2లో...

బ్యాంకింగ్ రంగం కుదేలు

వివరాలు3లో...

స్థితప్రజ్ఞశాలి మేరీకోమ్

వివరాలు4లో...

మూడు మతాల పవిత్రక్షేత్రం 'యెరుషలేం'

వివరాలు4లో...


హ్యాపీనెస్ట్ మలివిడత బుకింగ్

# ప్రారంభం ఎప్పుడో..

## సీఎం రాక కోసం ఎదురుచూపులు




**రాజధాని వార్తలు, మచిలీపట్నం :** దశాబ్దకాలంగా అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న కృష్ణాయూనివర్సిటీని మచిలీపట్నానికి 15 కిమీ దూరంలోని రుద్రవరంలో రూ.70 కోట్లతో నూతన భవనాలను నిర్మించారు. ఇందులో అత్యాధునిక టెక్నాలజీ జీయో గ్రిడ్ వాడారని వర్సిటీ ఉపకులపతి రామకృష్ణారావు తెలిపారు. అయినా వర్సిటీకి బాలారిష్టాలు తప్పడం లేదు. మూడు నెలలుగా యూనివర్సిటీ భవనాల ప్రారంభోత్సవం జరుగుతుందని ప్రకటించడం అనంతరం వాయిదా వేయడం ఆనవాయితీగా వస్తోంది. ఎప్పుటికి ఈ భవనాల ప్రారంభోత్సవం జరుగుతుందో తెలియని స్థితి నెలకొంది. ముఖ్యమంత్రి ఇక్కడకు వచ్చేందుకు సుముఖంగా లేరని, అమరావతి నుంచే రిమోట్ ద్వారా భవనాల ప్రారంభోత్సవం చేస్తారనే ప్రచారం కొద్ది రోజులుగా జరుగుతోంది. 2008 ఏప్రిల్ 23న ప్రారంభమైన కృష్ణా యూనివర్సిటీకి ఎట్టకేలకు నూతన భవనాలు సమకూరాయి. మూడేళ్ల క్రితం భవనాల నిర్మాణం ప్రారంభించారు. 18 నెలల్లో పూర్తి చేయాల్సిన ఈ భవనాల పనులను మూడేళ్లుగా చూస్తూనే ఉన్నారు. ఎట్టకేలకు భవనాల నిర్మాణం పూర్తకావడంతో సంబంధిత కాంట్రాక్టర్లు అక్కడి నుంచి సామాగ్రి మొత్తాన్ని ఖాళీ చేసి తీసుకువెళ్లారు. చిన్న చిన్న పనులు మినహా భవనాల నిర్మాణం దాదాపు పూర్తయింది. ఈ ఏడాది జూన్‌లోనే ఈ భవనాల నిర్మాణం పూర్తి చేసి యూనివర్సిటీకి అప్పగిస్తామని ప్రకటించారు. అప్పటికి పనులు పూర్తి కాకపోవడంతో సెప్టెంబరు నెలలో ప్రారంభోత్సవం ఉంటుందని హడావుడి చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవని అప్పట్లో కార్యక్రమాన్ని నిలిపివేశారు. నవంబరులో భవన ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ భవనాలను ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నప్పటికీ ముఖ్యమంత్రి రాజకీయాలతో బిజీగా ఉండటంతో ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియకుంది. వర్సిటీ నూతన భవనాలు ప్రారంభం అయితే జిల్లాలోని 180 కళాశాలల్లోని 70 వేల మంది విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

**విద్యార్థుల సెల్ఫీలు**

మచిలీపట్నం మండలం రుద్రవరం గురుకుల జూనియర్ కళాశాల పక్కనే ఉన్న 102 ఎకరాల భూమిలోని కొంత భాగంలో రెండు బ్లాకులుగా నూతన భవనాలను నిర్మించారు. ముఖ్యమంత్రి భవనాల ప్రారంభోత్సవానికి తేదీని ఇవ్వకపోవడంతో తుది మెరుగులు దిద్దే పనులను ప్రస్తుతం నెమ్మదిగా చేస్తున్నారు. భవనాలకు రంగులు వేసే కార్యక్రమం పూర్తికావడంతో ఈ ప్రాంతానికి నూతన హంగులు ఏర్పడ్డాయి. దీంతో యువకులు ఫోటోగ్రాఫర్లను వెంట తెచ్చుకుని ఫోటోలు, సెల్ఫీలు దిగుతున్నారు. యూనివర్సిటీ భవనాల పక్కనే పవర్ రూం, జనరేటర్ గదులను నిర్మించారు. ఇక్కడ చేసిన విద్యుదీకరణ పనులు కొద్దిపాటి వర్షానికే దెబ్బతింటాయని ఈ పనుల నాణ్యతను చూసినవారు చెబుతున్నారు. భవనాల ముందు భాగంలో ఉన్న ఖాళీ స్థలాన్ని మెరక చేస్తేనే ఈ ప్రాంతానికి కొత్త కళ వస్తుందని స్థానికులు అంటున్నారు. యూనివర్సిటీ భవనాలు ప్రారంభోత్సవానికి నోచుకుంటే తమకు వసతి గృహం అందుబాటులోకి వస్తుందని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అంతర్జాతీయస్థాయి ఆధ్యాత్మిక చింతన



- కర్నూలులో మూడురోజుల పాటు 'ఆలమి తబ్లిగి ఇస్తెమా' కార్యక్రమం
- 20 లక్షల మంది హాజరవుతారని అంచనా

**కర్నూలు :** కర్నూలు నన్నూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం నుంచి అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక చింతన కార్యక్రమం 'ఆలమి తబ్లిగి ఇస్తెమా' ప్రారంభం కానుంది. మూడురోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి భక్తులు హాజరుకానున్నారు. 20లక్షల మంది హాజరవుతారని అంచనా. ఆధ్యాత్మిక ప్రసంగం, భక్తులు కూర్చుని ప్రార్థనలు చేసేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. దిల్లీ నుంచి మతబోధకులు... మలేషియా, సింగపూర్, హాంగ్‌కాంగ్, ఇండోనేషియా, సుడాన్, నైజీరియా, ఇథియోపియా దేశాల నుంచి భక్తులు రానున్నారు. భోజనశాలలను, మరుగుదొడ్లను తాత్కాలికంగా నిర్మించారు. బస్సులు, రైళ్ల నుంచి

- మిగతా 2 లో



వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్ ఆధ్వర్యంలో ఏపీ రాజధాని ప్రాంతం విజయవాడలో మొట్టమొదటి నోవోటెల్ 5 స్టార్ హోటల్ ఈ నెల 9న ప్రారంభమవుతుందని ఓ ప్రకటనలో తెలిపారు.

## నెలాఖరులోగా 'ఏపీ ఐఎండీ సెంటర్'

**భారత వాతావరత శాఖ డైరెక్టర్ జనరల్ రమేష్**


**రాజధాని వార్తలు ,అమరావతి:** నీరుకొండ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వాతావరణ కేంద్రం (ఏపీ ఐఎండీ సెంటర్) ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తునామని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కేజే రమేష్ పేర్కొన్నారు. ఇటీవల యూనివర్సిటీని సందర్శించిన ఆయన నూతనంగా ఏర్పాటు చేసే ఏపీ ఐఎండీ సెంటర్ పనులను పరిశీలించారు. వర్సిటీ ప్రొవీసీ నారాయణరావు, డిప్యూటీరిజిస్ట్రార్ డాక్టర్ శివకుమార్‌లతో మాట్లాడారు. ఈ నెల మూడో వారంలో రాష్ట్రానికి సంబంధించిన ఐఎండీ సెంటర్‌ను కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. పది రోజుల్లోగా పనులన్నీ పూర్తి చేయాలని ఐఎండీ ఉద్యోగులను ఆదేశించారు. రెయిన్‌గేజ్, యానిమో మీటర్, విండ్ వేన్ సూచికలను ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించి ఉద్యోగులకు అవసరమైన సూచనలు చేశారు ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసే ఈ నూతన వాతావరణ కేంద్రం ద్వారానే ముందు రాష్ట్రానికి సంబంధించిన వాతావరణ సూచనలు, ముందస్తు తుపాను హెచ్చరికలు జారీ చేయడం జరుగుతుతుందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. యూనివర్సిటీ ప్రొవైస్‌ఛాన్సలర్ నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ జి.గుణశేఖరన్‌లు ఆయనకు వర్సిటీ కల్పించే సదుపాయాలను వివరించారు.

SRM UNIVERSITY — AP, Amaravati


ఏపీ ఐఎండీ సెంటర్ ప్రాంతాన్ని పరిశీలిస్తోన్న ఐఎండీ డైరెక్టర్ జనరల్ రమేష్, ప్రొవైస్‌ఛాన్సలర్ నారాయణరావు (కుడి నుంచి)

## ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రి ?





**రాజధాని వార్తలు ,అమరావతి:** తెలంగాణలో ఎన్నికల పర్వం ముగిసింది. ఫలితాలు ఈ నెల 11న రాబోతున్నాయి. తెలంగాణలో ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా అవి ఆంధ్రప్రదేశ్ రాజకీయాన్ని తప్పకుండా ప్రభావితం చెస్తాయి. జాతీయ చానెళ్ల ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్ని టీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని సూచిస్తుండగా లగడపాటి తన ఆర్ జి ఫ్లాష్ టీంతో చేయించిన సర్వేలో మాత్రం ప్రజా ఫ్రంట్ అధికారంలోకి రాబోతుందని తేల్చింది. ఒక వేళ అదే నిజమైతే ఆదే ప్రజాఫ్రంట్ ఫార్ములా రాబోయే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, సాధారణ ఎన్నికల్లోనూ పునరావృతం కాబోతుందా అంటే, చాలా వరకూ అలానే ఊడొచ్చు అని

- మిగతా 2 లో




# 11న ప్రజాతీర్పు వెల్లడి

**రాజధాని వార్తలు, అమరావతి:** ఐదురాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల తీర్పు మంగళవారం వెలువడనుంది. కేంద్రంలోని బీజేపీ ఎన్నిరాష్ట్రాల్లో విజయం సాధిస్తుంది ? దాని భవితవ్యం ఏమిటి ? అనేది తేలనుంది. బీజేపీ వ్యతిరేకతను కాంగ్రెస్ ఎంతవరకు వినియోగించుకోగలిగింది అనేది తెలుస్తుంది. అదే సమయంలో జుమ్లాతో (ఉత్తుత్తి కబుర్లు) తో అధికారం చేజిక్కించుకున్న బీజేపీ మరింతగా దానిని కొనసాగిస్తుందా ? లేదంటే ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకుంటుందా అనేది వేచి చూడాల్సిందే. బీజేపీకి బైబై..చెప్పి కాంగ్రెస్‌కు చేరువైన తెలుగుదేశం పార్టీని కూడా విశ్లేషించవలసి ఉంది. తెలంగాణాలో ప్రజాకూటమి విజయం సాధిస్తే కూటమికి మరీ ముఖ్యంగా చంద్రబాబుకు ఎదురుండదు.. దేశవ్యాప్తంగా నీరాజనాలు అందుతాయి. అలా జరగకపోతే అపప్రదను తెలుగుదేశం మూట కట్టుకోవడంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ఉండే అవకాశాలు సన్నగిల్లతాయి. పార్టీలో తమ్ముళ్ల ఫిరాయింపులకు పాల్పడతారనడంలో సందేహం లేదు. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారం చేపట్టకపోతే ఆ తప్పిదం పూర్తిగా రాహుల్ గాంధీపై పడుతుంది. ఎందుకంటే చంద్రబాబుకున్న వ్యతిరేకత ఇక్కడ పడుతుందన్నా వినకుండా ఆయనతో మిత్రత్వం నడిపినందుకు ఇలా సంభవించిందని రాష్ట్ర నాయకత్వం గాంధీపై నెపం వేస్తారు. ఎన్నికల ఖర్చుతోపాటు హెలికాప్టర్ల ఖర్చుకు కక్కుర్తి పడినందుకు ఐదేళ్లు అధికారానికి దూరమయ్యామని రాహుల్ గాంధీ పరితాపం పొందవచ్చు. 33 ఎంపీలను ఇచ్చిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేసి ఏపీలో కాలుపెట్టే పరిస్థితి లేకుండా చేసుకోవడంతోపాటు, తెలంగాణాలో అధికారం చేపడతామన్న అక్కడి నేతలమాటలు విని గత ఎన్నికల్లో

- మిగతా 4 లో

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్**

| సంస్థ | టీఆర్ఎస్ | కాంగ్రెస్ + | ఇతరులు |
|---|---|---|---|
| లగడపాటి రాజగోపాల్ | 35 (±10) | 65 (±10) | 19 |
| టైమ్స్ నౌ | 66 | 37 | 16 |
| ఆరా | 75-85 | 25-35 | 9-11 |
| ఇండియాటుడే | 79-91 | 21-33 | 5-10 |
| న్యూస్ఎక్స్-ఐటీవీ-నేత | 57 | 46 | 16 |
| రిపబ్లిక్ టీవీ - సీఓటర్ | 48-60 | 47-59 | 6-13 |
| రిపబ్లికన్ టీవీ జన్‌కీ బాత్ | 50-65 | 38-52 | 12-21 |



రాజధాని వార్తలు
కలం

# కులభోజనాలకు బై..బై..

చల్లని ఉదయాలు, పండువెన్నెల కురిపించే చంద్రుడు, పచ్చని చెట్ల మధ్యన స్నేహితులతో ఆడిపాడుతుంటే ఎంత సరదాగానో ఉంటుంది. అది జీవితాంతం ఒక తీపిగుర్తుగా మిగిలిపోతుంది. ఎంత ఒత్తిడికి గురయినా, ఆనాటి సరదా సంఘటనలు గుర్తు చేసుకుంటే రిలాక్స్ అవ్వవచ్చు. మనలోని ప్రేమాప్యాయతలను రెట్టింపు చేసుకునే సౌలభ్యం ఈ కార్తీక మాసంలోనే ఉంటుంది. చలిమరింత పరుచుకునే వేళ కార్తీకమాసం పలకరించి వెళ్లిపోయింది. అయితే ఇదవరకటి వనాలు, ఉసిరి చెట్లు, కులమతాలకు అతీతంగా జరుపుకునే సమారాధనలు ప్రస్తుతం కరువయ్యాయి. పార్కులు, గెస్ట్‌హవుసుల్లో కుల,మత, ప్రాంతీయ భోజనాలు జరుగుతున్నాయి. పనిలోపనిగా ఎన్నికలు కూడా వచ్చాయి కాబట్టి, ఎవరికెంతో మాట్లాడుకునేందుకు ఈ కార్తీక వనభోజనాలు బాగా పనికి వచ్చాయి. ఏ పార్టీవారు ఈ గ్రూపుకు ఎంత ఇస్తామన్నారు? ఇంకా ఎంతమందిని పోగేయ్యాలి. పక్కకులపోళ్లని ఎలా తొక్కిపట్టాలి. రాజకీయాల్లో ఎలా విజృంభించాలి ?అనేవాటిపైనే చర్చ జరిగింది. ఎవరికి ఎక్కడ చెక్‌పెట్టాలో మంతనాలు జరిగాయి.

వాస్తవానికి కార్తీకమాసం వనభోజనాల లక్ష్యం ఇదికాదు. రోజూ ఒకే విధమైన జీవనంతో బోర్ కొడుతుందనే ఉద్ధేశంతోనూ, సహవాసులందరిలో సుహృద్భావన కలిగించాలని మన పెద్దలు కార్తీకవనభోజనాల వెలుసుబాటు కలిగించారు. అప్పట్లో వనాలను సంరక్షించాలన్న ధ్యాసతోపాటు, రకరకాలయిన చెట్లు మానవుని ఆయుష్షు పెంచుతాయన్న విజ్ఞానంతో ఉసిరి చెట్టు క్రింద వీటిని ఏర్పాటు చేసే వారు. వనాలతో మంచి గాలిని, ఆయురారోగ్యాలను పొందవచ్చు. క్రిమికీటక నాశనలు, రసాయినాలు ఉపయోగించని చెట్ల ఫలాల రుచులు ఈ తరానికి తెలియకుండా పోయింది. ఎంత ధనం పోసినా, ఎన్ని ఆధునిక సౌకర్యాలు ఉన్నా పచ్చటి పర్యావరణం ముందు అవన్నీ బలాదూరేనని, చెప్పేవారే కరువయ్యారు.

అంతేకాదు వనభోజనాల మౌలిక సూత్రాన్ని కూడా స్వార్థరాజకీయ నాయకులు తమకోసం వాడుకుంటున్నారు. సహవాసులతో వెళ్లవలసిన కార్యక్రమం కాస్తా కుల,మతాలు చూసుకొని మరీ వెళ్ల వలసి వస్తోంది. కుల, మత తత్వాలను తగ్గించే ప్రక్రియకు బదులుగా వాటిని ప్రోత్సహించే పరిస్తితి పెరుగుతోంది. ఎక్కడ పడితే అక్కడ కులభోజనాలు జరుగుతున్నాయి, కులాల్లోని గొప్పోళు విడిదిని ఏర్పాటు చేసి (వనాలు లేనందున) ఎన్నికల్లో వాడుకుంటున్నారు. లేదా హాజరయినవారు సంఖ్య బట్టి బలాన్ని చూపి రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారు. వారిలో బేధభావాలను పెంచి కక్ష్యలు, కార్పణ్యాలు ఎగదోసి తమ పబ్బం గడుపుకుంటున్నారు. వాళ్లు రాజకీయంగా ముందున్నారంటే, వీళ్లు ముందున్నారని కాకి లెక్కలు చెబుతూ జాతిగా ఎదగాల్సిన వారిని కులాలు మతాలుగా విడదీస్తున్నారు. ఫంక్షన్ హాళ్లల్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, మాంసాహార విందులతోనూ, మగవారు మద్యంతోనూ ఈ కార్యక్రమాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. నిజానికి ఈ పద్ధతి నిషిద్ధం. ఒక 20 ఏళ్ల క్రితం ఈ పద్ధతి లేదు. మనిషిని మనిషిగా గుర్తించడానికే ఏ పండుగలైనా.. అంతేకాని కులం, మతం, ప్రాంతంగా విడదీయటం భారతీయతకు చేటని గుర్తించాలి. వనభోజనాలను ఆదరించి, కులభోజనాలను నిరసించాలి...మనుష్యులంతా ఒక్కటేనని భావించేవారు, జాతిని జాగృతం చేసేవారు పిలిస్తే వెళ్లటానికి దేశంలో కోట్లాది మంది ఉన్నారు. వారంతా ఒక్కటై వచ్చే ఏడాది నుంచి అసలు సిసలైన కార్తీక భోజనాలు ఆరగించాలి. అభ్యుదయంతో జరుపుకునే వనసమారాధనలకు స్వాగతం..

# బ్యాంకింగ్ రంగం కుదేలు

బ్యాంకింగ్ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. స్వాతంత్ర్యానికి ముందు 1921 లో ఉద్భవించిన ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశానికి గర్వకారణమైతే, 1969 జూలై 19న బ్యాంకులను జాతీయం చేయడం బ్యాంకింగ్ రంగంలో గొప్పమలుపు. దీంతో బ్యాంకింగ్ సేవల గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి, సామాన్యులకు కూడా అందాయి. నేటి ఈ పరిస్థితులకు రెండు అంశాలను ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు ఒకటి నిరర్ధక ఆస్తులు (ఎన్.పి.ఎ) పెరుగుదలను అరికట్టలేకపోవడం రెండు బ్యాంకులలో మోసాల సంఖ్య పెరగడం మొదటి అంశాన్ని లోతుగా పరిశీలిస్తే ఈ ఏడాది మార్చి 31 నాటికి బ్యాంకుల నిరర్ధక ఆస్తుల మొత్తం రూ.10,23 లక్షల కోట్లు గతేడాది డిసెంబర్ 31 నాటి నిరర్ధక ఆస్తులతో పోలిస్తే 16 శాతం అధికంగా వుంది. అంటే గతేడాది రూ.8.86 లక్షల కోట్లు ఉండగా రూ. 1,88 లక్షల కోట్లు పెరిగి మొత్తం రూ.10 లక్షల కోట్లు దాటిపోయింది. నిరర్ధక ఆస్తుల మొత్తంలో సింహభాగం ప్రభుత్వం రంగ బ్యాంకులదే. ప్రభుత్వరంగం బ్యాంకుల నిరర్ధక ఆస్తుల విలువ రూ.8,97 లక్షల కోట్లు కాగ, ప్రైవేటు బ్యాంకులలో 1.28 లక్షల కోట్లు ఉన్నాయంటే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నియంత్రణ కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ముఖ్యంగా స్టేట్‌బ్యాంక్ రూ.2.23 లక్షల కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 86,620 కోట్లతో అగ్రస్థానంలో నిలిచాయి. అయితే ప్రైవేటు రంగం బ్యాంకులలో ఐసీఐసీఐ బ్యాంకు ఒక్కటే రూ.54,063 కోట్లు యాక్సిస్ బ్యాంకు 34259 కోట్లు మిగిలినవన్నీ రూ.10,000 కోట్లలో ఉన్నాయి. ఇంకా రుణపున: వ్యవస్థీకరణలోని బ్యాంకులను కూడా కలుపుకుంటే మొత్తం నిరర్ధక ఆస్తులు విలువ రూ.15 లక్షలకోట్లు దాటుతోంది. ఈ గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే క్రమంలో రిజర్వ్ బ్యాంక్ నిబంధనలను అనుసరించి ప్రామాణికాలను పాటించే పద్ధతిలో భాగంగా బ్యాంకులు ప్రతి సంవత్సరం ఎప్పటికప్పుడు నిరర్ధక ఆస్తులను తమ ఖాతాపుస్తకాల నుండి




రద్ధు చేస్తూ ఆస్తిఅప్పుల పట్టీలను మెరుగుపరుస్తున్నాయి. ఆ విధంగా 2017-18 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వరంగ బ్యాంకులు రద్ధు పరిచిన మొత్తం పారుబాకీల విలువ రూ.1.20 లక్షలకోట్లు బ్యాంకుల వ్యాపారం లావాదేవీల వలన ఏర్పడిన నష్టంతో పోలిస్తే ఇది ఒకటిన్నర రెట్లు ఎక్కువ. 2016-17 ఆర్థిక సంవత్సరంలో రద్ధు, పరిచిన రూ.81,683 కోట్లుతో పోల్చి చూసిన ప్రస్తుత మొత్తం అధికమే. స్టేట్ బ్యాంక్ రూ.40,196 కోట్లు కెనరా బ్యాంక్ 8,310 కోట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ, 7,407 కోట్లు, రద్ధు చేశాయి. ప్రజలసొమ్ముకు ధర్మకర్తలుగా బ్యాంకులు ఉండాల్సిన ప్రభుత్వం పారిశ్రామికులకు ఇలా చేయడం ఎంతవరకు సబబు ?

ఈ పరిస్థితుల్లో 2017 నవంబర్ 8 న మన ప్రధాని పెద్ధ నోట్ల రద్దు ప్రకటన గోరుచుట్టుపై రోకటిపోటులా తయారైంది. బ్యాంకులు విశ్వసనీయతను దెబ్బతీస్తున్న రెండో అంశం బ్యాంకుల్లో నానాటికి పెరుగుతున్న మోసాలు నీరవ్ మోడీ , నికిల్ చోక్స్ వంటి వారు చేసిన మోసాలు ఈ రంగాన్నే కులిపివేశాయి. ఆర్బీఐల ఈ ఏడాది ఆగష్టు 30న ప్రకటించిన సమాచారం ప్రకారం దేశం మొత్తం మీద బ్యాంకు మోసాల సంఖ్య 2017-18 నాటికి రూ.5,835 కు చేరింది. నష్టపోయిన మొత్తం విలువ రూ.41,000 కోట్లు దీనికి తోడు తాజాగా సృజనా చౌదరీ రూ.5,700 కోట్లు బ్యాంకులకు బకాయిపడ్డట్లుగా రావడంతో బ్యాంకింగ్ రంగం ఎలా ఉంటుందోనన్న ఆందోళన మొదలైంది. ఈ మోసాల్లో బ్యాంకు ఉద్యోగుల పాత్రకూడా పెరుగుతోందని ఆర్బీఐ తన నివేదికలో పేర్కొంది.

దేశం మొత్తం మీద ప్రతి 4 గంటల కొక బ్యాంకు ఉద్యోగి అరెస్ట్ చేయబడుతున్నారని నివేదికలో 2015 జనవరి 1 నుంచి మార్చి 31, 2017 మధ్య కాలంలో జరిగిన మోసాలలో 5,200 మంది బ్యాంకు సిబ్బంది శిక్షకు గురయ్యారు. ప్రస్తుత పనిస్థితులను గమనిస్తే మోసపూరిత ఖాతాధారులు తమ డొల్ల కంపెనీలు, సంస్థలు, వ్యక్తులు ద్వారా సులభంగా బ్యాంకులను తప్పుదారి పట్టిస్తున్నావని అర్థమవుతోంది. ఈ విషయం సాక్షాత్తు మన ప్రధాన మంత్రి స్వాతంత్ర్య దినోత్సవంనాడు తమ ప్రభుత్వం 1.75 లక్షల రొల్ల కంపెనీలను గుర్తించడం జరిగిందని చెప్పారు. ఇటువంటి పరిస్థితులను గమనిస్తున్న దేశప్రజలకు బ్యాంకుల పట్ల విశ్వాసం నన్న గెలుస్తోందని తెలుస్తోంది. కేంద్రప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు సమన్వయంతో ఈ సమస్యలను అధిక మించకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందనడంలో సందేహం లేదు.

### జనవరి 26న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయస్థాయిలో బ్యాంకు ఉద్యోగాల సమ్మె నిర్వహించాలని ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) నిర్ణయించింది. బ్యాంక్ ఆఫ్ బరోడ, దేనా బ్యాంకు, విజయ బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తూ 9 యూనియన్ల (అతిపెద్ద యూనియన్ ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, ఎన్‌సీబీఈ, బీఈఎఫ్ఐ, ఏఐబీఓఏ, ఐఎన్‌బీఈఎఫ్, ఐఎన్‌బీఓసీ, ఎన్ఓబీడబ్ల్యు,ఎన్ఓబీఓతో కూడిన యుఎఫ్‌బీయూ) ఈ మేరకు నవంబరు 26న జాతీయ స్థాయిలో బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు పిలుపునిచ్చింది.

– ఖాన్

# అమరావతిలో.. హాఫ్ మారథాన్

- 16న నిర్వహించేందుకు ఏపీసీఆర్‌డీఏ నిర్ణయం
- రాజధానికి విరాళంగా ప్రవేశ రుసుము

**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** నవ్యాంధ్ర రాజధానిలో తొలిసారిగా హాఫ్ మారథాన్(21 కి.మీ)ను నిర్వహించేందుకు ఏపీ సీఆర్‌డీఏ నిర్ణయించింది. ప్రజారాజధాని కోసం తమ భూముల్ని స్వచ్ఛందంగా ఇచ్చిన రైతులను త్యాగాలను ప్రస్తుతిస్తూ.. వారి స్ఫూర్తిని అభినందించే ఉద్దేశంతో పాటు.. అమరావతిపై ప్రేమాభిమానాలు చాటుకునేందుకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తు దిశగా పరుగుపెట్టే ధ్యేయంతో 'అమరావతి సిటీ రన్ - 2018' పేరుతో డిసెంబర్ 16న నిర్వహణకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఏపీసీఆర్‌డీఏ భాగస్వామ్యంతో స్థానిక భాగస్వామి అమరావతి రన్నర్స్ సహకారంతో 'అమరావతి స్మార్ట్ అండ్ సస్టెయినబుల్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏఎస్ఎస్‌సీసీఎల్) నిర్వహించనుంది. అమరావతిలో నిర్వహించనున్న అమరావతి పరుగును 21 కి.మీ, 10 కి.మీల కేటగిరీల్లో విడివిగా నిర్వహించనున్నారు. అమరావతి సిటీ రన్ - 2018 రాయపూడి దగ్గర సీడ్ యాక్సెస్ రోడ్డులోని ఏపీసీఆర్‌డీఏ కార్యాలయం దగ్గర ప్రారంభమవుతుంది. అక్కడ నుంచి ఏడీసీ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల మీదుగా పార్క్ రోడ్డులో సాగుతోంది. చివరకు నేలపాడు సమీపంలో నిర్మాణంలో ఉన్న ఎన్జీవోల నివాసాల ప్రాజెక్టు దగ్గర ముగుస్తుంది. పరుగులో పాల్గొనే వారికి టీషర్ట్, మెడల్, బిజ్(ఎలక్ట్రానిక్ చిప్), ఈ సర్టిఫికేట్(పార్టిసిపెంట్స్ దీన్ని నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఉంది.) అవార్డులు ఇవ్వనున్నారు. బిజ్ ఎలక్ట్రానిక్ చిప్ ప్రతి భాగస్వామి టీషర్ట్‌కు అమర్చి ఉంటుంది. దీని ద్వారా అతను పరిగెత్తే వేగం, ఎంత దూరం, ఎంత సేపు పరుగుచేశారనే అంశాలు నమోదవుతాయి.

**వివిధ కేటగిరీల్లో అవార్డులు**

అమరావతి సిటీ రన్-2018 కార్యక్రమంలో పాల్గొనే వంద మందికి వివిధ కేటగిరీల్లో అవార్డులు ఇస్తారు. 18-44, 45-54, 55-65 ఇలా వయస్సుల వారీగా విజేతలను గుర్తిస్తారు. దీంతో పాటు 65 కంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు, పురుషులకు విడిగా బహుమతులు అందజేస్తారు. మైళ్ల కొద్దీ పరుగు - చిరునవ్వులు చిందించు (రన్ ఫర్ మైల్స్ - స్ప్రెడ్ స్మైల్స్) నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఔత్సాహికులు పాల్గొని రాజధానిలో చేపట్టిన తొలిపరుగును విజయవంతం చేయాలని ఏపీ సీఆర్‌డీఏ అధికారులు కోరుతున్నారు. రన్‌లో పాల్గొనాలనే

అమరావతి సిటీ రన్- 2018
తేదీ: డిసెంబర్ 16
ప్రదేశం: సీఆర్‌డీఏ కార్యాలయం, సీడీయాక్సిస్ రోడ్డు దగ్గర, రాయపూడి.

**జరుగుతుందిలా...**

21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్ రన్‌లో పాల్గొనే వారు రాయపూడిలోని సీఆర్‌డీఏ కార్యాలయం దగ్గర ఉదయం 5.30 గంటలకు హాజరుకావాలి. 6 గంటలకు ప్రారంభమవుతోంది.
10 కి.మీలో పాల్గొనే వారు.. ఉదయం 6.30 గంటలకు హాజరవ్వాలి. ఏడు గంటలకు ప్రారంభమవుతోంది.

ఆసక్తి ఉన్నవారు అమరావతి రన్నర్స్ వెబ్‌సైట్‌లో (డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.అమరావతి రన్నర్స్ .కామ్) తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. పేర్లను నమోదు చేసుకోవడానికి రుసుము మొత్తం రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ రుసుమును రాజధానికి విరాళంగా 'మైబ్రిక్ - మై అమరావతి' ఖాతాలో జమ చేస్తారు. ఇప్పటికే ఈ రన్‌కు రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు.. హైదరాబాద్ నగరం నుంచి వివిధ రంగాలకు చెందిన 2 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు.

## అంతర్జాతీయస్థాయి ఆధ్యాత్మిక చింతన

**(మొదటిపేజీ తరువాయి)**


వచ్చే భక్తులను తీసుకెళ్లేందుకు ప్రత్యేక వాలంటీర్ల వ్యవస్థను, తొమ్మిది భారీ వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు.

**'ఇస్తెమా'కు ఆధ్యాత్మిక గురువు రాక**

దీనికి హాజరయ్యేందుకు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం షెహరన్‌పూర్ జిల్లా డియోబాండ్ నగరానికి చెందిన ఆధ్యాత్మిక గురువు హజరత్‌జీ మౌలానా సాద్ సబ్ శుక్రవారం రాగా ఆయనకు నిర్వాహకులు స్వాగతం పలికారు. రైల్వేస్టేషన్‌లో అందరితో కలిసి ఆయన ప్రార్థన చేశారు. ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప, గుంతకల్ రైల్వే ఎస్పీ సిద్ధార్థకౌశల్ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**దైవానుగ్రహం కోసమే: మంత్రి ఫరూక్**

దైవానుగ్రహం కోసమే ఇస్తెమా జరుగుతోందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఈ ఏర్పాట్లపై అధికారులు, రాష్ట్ర కమిటీ పెద్దలతో చర్చించారు. దీని నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.10 కోట్లు మంజూరు చేయడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు.




### ప్రకృతి వ్యవసాయ సదస్సును ప్రారంభించిన సీఎం

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** జిల్లాలోని నాగార్జున వర్శిటీ ఎదురు ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద బాబు, ప్రకృతి వ్యవసాయ పితామహుడు సుభాష్ పాలేకర్ పాల్గొన్నారు. ఈ నెల 17 వరకు 10 రోజుల పాటు ప్రకృతి వ్యవసాయ సదస్సు జరగనుంది. వేలాది మంది రైతులు శిక్షణ కోసం ఈ సదస్సుకు హాజరుకానున్నారు.

## క్రిష్టమస్, కొత్తఏడాదికి ప్రత్యేక రైళ్లు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** క్రిస్మస్, నూతన సంవత్సరానికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపు తున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు 22న హైదరాబాద్ - కాకినాడ మధ్య 82723 నెంబర్ రైలు హైదరాబాద్ నుంచి ఈ నెల 22న రాత్రి 11 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 9 గంటలకు కాకినాడటౌన్‌కు చేరుకుంటుంది. 25న కాకినాడ టౌన్ - హైదరాబాద్ 07002 నెంబర్ రైలు (కాకినాడ టౌన్ - హైద రాబాద్) రాత్రి 9 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 8.15కు హైదరా బాద్‌కు చేరుకుంటుంది. కాకినాడ టౌన్ - తిరుపతి 07431 నెంబర్ రైలు (కాకినాడ టౌన్ - తిరుపతి) ఈ నెల 20, 23, 26 తేదీల్లో రాత్రి 10.50కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30కు తిరుపతికి చేరుకుంటుంది. తిరుపతి - కాకినాడ టౌన్ 07432 నెంబర్ రైలు(తిరుపతి - కాకినాడ టౌన్) ఈ నెల 21, 24, 27 తేదీల్లో రాత్రి 7 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5.20కు కాకినాడు చేరుకుంటుంది. కాకినాడ టౌన్ - తిరుపతి 07431 కాకినాడ టౌన్-తిరుపతి రైలు ఈ నెల 28న రాత్రి 10.50కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30కు తిరుపతికి చేరుకుంటుంది. 29న తిరుపతి - విజయవాడ 07226 నెంబర్ తిరుపతి-విజయవాడ రైలు రాత్రి 9.50కు బయలుదేరి, మరుసటి రోజు ఉద యం 4.30కు విజయవాడకు చేరుకుంటుంది. విజయవాడ - నాగర్‌సోల్ 07713 నెంబర్ విజయవాడ-నాగర్‌సోల్ రైలు ఈ నెల 24న ఉదయం 9.40కు బయలుదేరి, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 3.20కు చేరుకుని, 3.45కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.50కు చేరుకుంటుంది. 26న విజయవాడ - సికింద్రాబాద్ 07207 నెంబర్ విజయవాడ - సికింద్రాబాద్ రైలు రాత్రి 10 గంటలకు బయలుదరి మరుసటిరోజు ఉదయం 4 గంటలకు చేరుకుంటుంది. సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, ఏసీ త్రీటైర్, స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయి.




### విజ్ఞాన విహార యాత్ర వెళ్లిన రాయపూడి విద్యార్థులు

**రాజధాని వార్తలు, రాయపూడి:** తుళ్లూరు మండలం రాయపూడిలోని శ్రీకృష్ణ దేవరాయ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రభుత్వ ఆదేశాల మేరకు విజ్ఞాన విహార యాత్ర వెళ్లారు. ఈ యాత్ర శనివారం ఉదయం 7 గంటలకు రాయపూడి నుంచి బయలుదేరి కోటప్పకొండ , కొండవీడు ప్రాంతములను సందర్శించుకుంటామని ప్రధానోపాధ్యాయలు రాంబాబు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రి?

**(మొదటిపేజీ తరువాయి)**

చెప్పక తప్పదు. తెలంగాణాలో ప్రజాఫ్రంట్‌లో ఒక భాగస్వామి అయిన చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ రానున్న ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడుబోయే ప్రజాఫ్రంట్ చేతిలో ఓటమి చవి చూస్తుందా? ఆంధ్రప్రదేశ్‌లో మరో నాలుగు -మాసాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు ఈ సారి చంద్రబాబుకు చాలా కీలకం కానున్నాయి. తన అధికారాన్ని మరో ఐదేళ్ల కొనసాగించుకోవలనే తహతహతో ఉన్న చంద్రబాబు ఈ సారి ఎన్నికల్లో గెలుపుకోసం -సర్వశక్తులు కేంద్రీకరించబోతున్నారు. అదే సమయంలో ఈ వ్యాసం రాస్తున్న సమయానికి 316వ రోజు పాదయాత్రలో ఉన్న వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా రాబోయే ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి అధికారం సంపాదించి ముఖ్యమంత్రి కావాలని చాలా పట్టుదలతో ఉన్నారు. మరోవైపు సినీ హిరో పవన్‌కళ్యాణ్ తను కూడా ముఖ్యమంత్రి కావాలనే ప్రయత్నంతో -పాదయాత్రలతో బిజీగా ఉన్నారు. - "ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటికా మాటలాడే" అలవాటున్న చంద్రబాబు బీజేపీతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఎన్నికలు దగ్గరకొచ్చే సమయానికి సున్నం పెట్టుకున్నారు. రాజధాని శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి వంగి వంగి దండాలు పెట్టిన చంద్రబాబు ఇప్పుడు నరేంద్ర మోదీతో తల ఎగరేసి ధిక్కార స్వరంతో మాట్లాడుతున్నారు. రాబోయే ఎన్నికలలో ఎలాగైనా చంద్రబాబును ఓడించాలన్న ఏకసూత్ర కార్యక్రమం - ధ్యేయంతో ఉన్న జగన్, పవన్‌తో బిజెపి పెద్దల ఆశీస్సులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ, జనసేన పార్టీలను ఒక త్రాటి మీదకు తీసుకురావాలన్న దృఢ సంకల్పంతో బిజెపి పార్టీ పావులు కదుపుతోంది. ఎందుకంటే వైఎస్ఆర్ కాంగ్రెస్, జనసేన-, బిజెపి పార్టీల ఏకైక లక్ష్యం ఈ సారి చంద్రబాబును అధికారంలోకి రాకుండా చూడటమే. ఈ మూడు పార్టీలు, సిపియం, సిపిఐ, ఎలక్షన్‌ల సమయంలో తిరునాళ్లలో దుకాణాలు తెరిచినట్లు ప్రారంభిమయ్యే చిన్న చితకా పార్టీలను కలుపుకుని ప్రజాకూటమిగా ఏర్పడి ఎన్నికలలో పోటీచేస్తే, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను రాబట్టుకుని రాబోయే ఎన్నికలలో విజయదుందుభిమ్రోగిస్తే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. వైఎస్ఆర్ పార్టీని చంద్రబాబు కోడికత్తిపార్టీ అని అవహేళన చేసినా వైఎస్ఆర్ పార్టీకి వేసే ఓట్లు మురిగిపోయినట్లే అని ఓటర్లకు అయోమయానికి ఆయన గురి చేసినా జగన్‌కు ఉన్న క్రేజ్‌ను తగ్గించలేరు. అలానే జగన్ చంద్రబాబు అవినీతిపై ఎంత మాట్లాడినా చంద్రబాబుపై ఆయన పార్టీ వారికున్న ఆపేక్షను లేకుంగా చేయలేరు. ఎవరి అభిమానం వాళ్ళది.

జగన్‌ను, పవన్‌ను ఒక త్రాటి మిదకు తెచ్చి ఒకవేళ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు విజయదుందుభిమ్రోగిస్తే ఏం జరగబోతుంది? ఎన్నికలకు ముందే బిజెపి పెద్దలు జగన్‌ను, పవన్‌ను సమామేశపరచి ఒక ఒప్పందం చేసే అవకాశం ఉంది. అది ఏమిటంటే జగన్, పవన్, సిపిఐ సిపియం మిగతాపార్టీలు రాబోయే ఎన్నికల్లో విజయంసాధిస్తే జగన్‌ను ముఖ్యమంత్రిగా పవన్‌ను ఉపముఖ్యమంత్రిగా చేసే ఫార్మూలా ఒకటి రూపొందించవచ్చు.


ఓట్ల దామాషా ప్రకారం మిగతా పార్టీలకు కూడా మంత్రి పదవులు ఇవ్వవచ్చు. చంద్రబాబు, జగన్, పవన్, విడివిడిగా పోటీచేస్తే ఓట్లన్ని చీలి అంతిమంగా అది చంద్రబాబుకు లాభిస్తుంది. తెలంగాణా ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు తెలంగాణాలో ఓట్లు రాలవచ్చు, కానీ ఆంధ్రప్రదేశ్‌ను కేక్ కట్ చేసినట్లు రెండు ముక్కలు చేసి, ఆంధ్రప్రదేశ్ అనుభవిస్తున్న సమస్తకష్టాలకు మూలమైన పార్టీగా కాంగ్రెస్‌కు ఆంధ్రప్రదేశ్‌లో భవిష్యత్తు సుదూరంలో కూడా లేదు. తెంగాణాలో కాంగ్రెస్‌తో జతకట్టిన చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో అలా చేస్తే మాత్రం అది ఆత్మహత్యా సదృశం అవుతుంది. రాబోయే ఎన్నికలలో తానే ముఖ్యమంత్రి కావాలని ఆశిస్తున్న చంద్రబాబు, జగన్ మోహన్‌రెడ్డి, పవన్‌కళ్యాణ్‌ల ఆశలు ఫలిస్తాయా? కాలమే నిర్ణయిస్తుంది. చూద్దాం....

– హరిణాంక్

# స్థితప్రజ్ఞశాలి మేరీకోమ్

**ఆడపిల్లలు బయటికి వెళతానంటేనే ఎందుకు? ఏమిటి? ఎంతసేపటిలో వస్తావు అని ప్రశ్నలు వర్షం కురిపిస్తారు. ఆటలు అంటే అరిచి గోలపెడతారు. అలాంటి ది బాక్సింగ్ ఎంచుకోవడం అంటే మాటలు కాదు. ఈ పరిస్థితుల్లో మేరీకోమ్ అనుకున్నది సాధించడానికి ఎంత ఎదురీది ఉంటుంది ? అంతేకాదు తన క్రీడా జీవితంలో, వ్యక్తిగతంగా, కుంటుంబపరంగా ఎన్నో అవాంతరాలు ఎదురైనా స్థితప్రజ్ఞతతో ముందుకు సాగిపోతున్న మేరీకోమ్‌ను యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలి.**





ఆమె

కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష మొక్కవోని పట్టుదలకు చిరునామాగా నిలిచిన మేరీ కోమ్ సాధించిన విజయం అసాధారణమైంది. ప్రపంచంలోని 72దేశాలకు చెందిన మూడు వందలమందికి పైగా బాక్సర్లు పాల్గొన్న ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మరెవరూ సాధించని కీర్తిని సంపాదించింది. భారత్ ఆతిథ్యమిచ్చిన ఈ పోటీల్లో 48కిలోల విభాగంలో తొలినుంచి తుదిపోరు వరకూ తనకు ఎదురులేదని నిరూపించింది. ముగ్గురు పిల్లల తల్లిగా ప్రపంచ మహిళా బాక్సింగ్‌లోయ ఆరో స్వర్ణ పతకం సాధించడమేకాదు, యువ బాక్సర్లను చిత్తు చేస్తూ తనలో చేవ తగ్గలేదని నిరూపించింది. ఫైనల్ పోరులో ఉక్రేనియన్ యువతేజం హనా ఓఖోటాను మట్టికరిపించిన తీరు చిరస్మరణీయం. ఆమె ఈ ఏడాది కామన్వెల్త్, ఇండియా ఓపెన్, పోలెండ్ అంతర్జాతీయ టోర్నీల్లో వరుస విజయాలు, ఇప్పుడు మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించి టోక్యో(2020) ఒలింపిక్స్‌లో పసిడి పతకంపై గురిపెట్టింది. సుదృఢ సంకల్పదీక్ష, ప్రత్యర్థిని గుక్కతిప్పుకోనివ్వని పోరాట పటిమతో ఎంతటి బలమైన వైరినైనా ఓడించడం ఆమె ప్రత్యేకత. అయితే ఆమె క్రీడా జీవిదతం ఎన్నో ఆటుపోట్లను చవిచూసింది. ఆమె బాక్సింగ్‌లో కాలుమోపే నాటికి ఒలింపిక్స్‌లో మహిళా బాక్సింగ్‌కు చోటులేదు. మన దేశంలో మహిళలు ఆ క్రీడలోకి అడుగుపెట్టడమే ఓ చోద్యంగా భావించే కాలం. పదిహేడేండ్ల కిందట ప్రపంచ బాక్సింగ్ పోటీల్లో అరంగేట్రం చేస్తూనే మేరీకోమ్ రజతంతో మెరసి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత ఏడాది(2002) స్వర్ణాన్ని సాధించి మేరీ తన విజయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. అయితే నిరంతర శిక్షణ కొనసాగించినన్నాళ్లు తనన్నెవ్వరూ తేలిగ్గా దెబ్బతీయలేరన్న ఆమె మాటలు అక్షర సత్యాలు. మళ్లీ 2005, 2006ల్లో అదే ధాటిలో స్వర్ణ విజేతగా నిలిచింది. దరిమిలా 2008, 2010ల్లో కాంచనంతో మణిపూరు మణిపూసగా రాణిచింది. రెండేళ్ల కిందట రియో ఒలింపిక్స్‌లో పాల్గొనే అర్హతను కోల్పోయింది. పట్టుదల, కృషి ఉంటే పరాజయ పరాభవాలు తాత్కాలికమేనవి ఆమె నిరూపించింది. ఈ నేపథ్యంలో మన పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరచి దేశవ్యాప్తంగా యువక్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించి తగిన శిక్షణ ఇచ్చేందుకు చిత్తశుద్ధి ప్రదర్శించాలి. అందుకు అనుగుణంగా అన్ని క్రీడలను ప్రోత్సహించే సమగ్ర జాతీయ క్రీడా విధానాన్ని రూపొందించాలి. ఆ దిశగా మన ప్రభుత్వాలు దృష్టి సారించితే.. మేరీ కోమ్ లాంటి మేటి క్రీడాక్రీడా కారులు విభిన్న క్రీడల్లో అందివస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.


కాలమ్




మైక్యూర్ హాస్పిటల్, కర్నూలు లో 5 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపు వారికి *ఉచిత* *హార్ట్* *ఆపరేషన్* లు చెయడుతుంది ,ఇందులో ఉచిత మందులు కూడ ఇవ్వబడును... ఎవారైనా ఉంటే మాకు ఫోన్ చేసి వారి పేరు నమోదు చేయించుకోగలరు.దయచేసి మానవత్వం తో అందరికి share చేసి మా ఆశయాన్ని నెరవేర్చ ప్రార్థనా.

Sreenivas Thambe
AGM
MyCure Hospitals
Near New bustand
Kurnool, Andhra Pradesh
Mob : 9966779780
8008705495


## ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

**ఫిబ్రవరి 13న నోటిఫికేషన్,మార్చి 9న ఎన్నికలు...**

**రాజధాని వార్తలు, సచివాలయం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం శుక్రవారం విడుదల చేసింది. ఏపీలో ఖాళీగా ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన నోటిషికేషన్ ఫిబ్రవరి 13న విడుదలౌతుంది. ఎన్నికలు మార్చి9న జరుగుతాయి. ఫలితాలు అదే నెల 15న వెలువడుతున్నాయని ఎన్నికల కమిషన్ తెలియజేసింది.

# స్వైన్ ఫ్లూ విజృంభణ

- చలికాలంలో మరింత వ్యాప్తి
- పట్టించుకోని వైద్యఆరోగ్యశాఖ



**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని ప్రాంతంలోని కృష్ణా జిల్లా ప్రజలకు స్వైన్‌ఫ్లూ కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది...వాతావరణంలో వచ్చిన మార్పులతో చలితీవ్రత పెరిగి వ్యాధి మరింతగా విజృంభిస్తోందని జిల్లావాసులఋ ఆందోళన చెందుతున్నారు...


రాజధాని ప్రతినిధి, మచిలీపట్నం : స్వైన్‌ఫ్లూ ఈమాట వింటేనే జిల్లా ప్రజలు వణికి పోతున్నారు. నవంబరు నెలలో చలి తీవ్రత పెరగడంతో స్వైన్‌ఫ్లూ మరింతగా విజృంభిస్తుందనే భయం జిల్లా ప్రజలను వెంటాడుతోంది. రాజధాని ప్రాంతంలో అధికంగా ఈ తరహా కేసులు నమోదవుతున్నా సంబంధిత వ్యాధితో బాధపడేవారిని అధికారిక లెక్కల్లోకి తీసుకురాకపోవడం గమనార్హం. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రితో పాటు విజయవాడలోనూ స్వైన్‌ఫ్లూవ్యాధి గ్రస్తులకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక గదులను ఐడీరూమ్స్ పేరుతో ఏర్పాటు చేశారు. ఇవి అలంకారప్రాయంగా మారాయనేవాదన ఉంది. రోజురోజుకు చలిపులి విజృంభిస్తుండటంతో స్వైన్‌ఫ్లూ ప్రజలను వెంటాడుతోంది. వైద్యఆరోగ్యశాఖ ఈ వ్యాధి తమ పరిధిలోనికాదనే విధంగా వ్యవహరిస్తుందనే వాదన ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో ఈ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమ చర్యలు నామమాత్రంగానే జరగడం గమనార్హం.

**వ్యాధి లక్షణాలు**

స్వైన్‌ఫ్లూ సోకితే తీవ్ర జలుబు, ముక్కునుంచి విపరీతంగా నీరుకారడం, జ్వరం, ఒళ్లు నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఊపిరి తిత్తులో నీరు చేరి శ్వాసతీసుకోవడం కష్టమవుతుది. శ్వాసతీసుకోవడం కష్టమయ్యే స్థితికి రోగి చేరుకుంటే వ్యాధి తీవ్రత అధికమైనట్లు గుర్తించాలి. వెంటనే ఆసుపత్రికి వెళ్లి ప్రత్యేక చికిత్స చేయించుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. పైలక్షణాలు కనిపిస్తే రోగులు సోంత వైద్యం , మెడికల్ షాపులకు వెళ్లి వారు ఇచ్చిన మందు బిళ్లలు వేసుకోకూడదు. అందుబాటులోని మంచి డాక్టరు, లేదా ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఒక్క ఫోన్ కాల్‌తో రేషన్ కార్డు

- కొత్త మార్గదర్శకాలు రూపొందించిన ప్రభుత్వం
- 1100కు ఫోన్ చేస్తే కార్డు మంజూరుకు చర్యలు
- ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సూర్యకుమారి




**రాజధాని వార్తలు, సచివాలయం :** రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు రూపొందించింది. ఒక్క ఫోన్ కాల్‌తోనే రేషన్ కార్డు అందుకునే సౌలభ్యం కల్పించింది. ఈ విషయాన్ని విడుదల చేసిన ఒక ప్రకటనలో ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. కొత్తగా మంజూరు చేసే రేషన్ కార్డులకు ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు రూపొందించిందన్నారు. రేషన్ కార్డు కావాల్సిన వారు ప్రజాసాధికార సర్వేలో తప్పనిసరిగా తమ పేరు నమోదు చేసుకుని ఉండాలన్నారు. అటువంటి వారు ప్రజాపరిష్కార వేదిక 1100 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఫోన్ చేసిన తరువాత సంబంధిత వ్యక్తి మొబైల్ నెంబర్ కు కార్డు సమాచారం వస్తుందన్నారు. అదే సమాచారం సంబంధిత అధికారులకూ పంపిస్తామన్నారు. నిబంధనల ప్రకారం దరఖాస్తు దారుడు అర్హుడని అధికారులు గుర్తించి వివరాలను పౌర సరఫరాల శాఖకు పంపిస్తారన్నారు. వాటి ఆధారంగా పౌర సరఫరాల అధికారులు అర్హులైన దరఖాస్తు దారులకు కార్డులను మంజూరు చేసి సంబంధిత జిల్లా అధికారులకు, అక్కడి నుంచి మండలాలకు పంపిస్తారన్నారు.

**నేటి వరకూ 23,59,391 కార్డుల పంపిణీ...**

2014 నుంచి నేటి వరకూ ఈ నాలుగన్నరేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 23,59,391 లక్షల రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేసినట్లు ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. అనంతరపురంలో 2,47,486 కార్డులు. చిత్తూరులో 1,92,454, తూర్పుగోదావరిలో 1,49,677, గుంటూరులో 2,24,175, కృష్ణాలో 2,15,602, కర్నూలులో 2,24,328, ప్రకాశంలో 1,98,100 కార్డులు మంజూరు చేశామన్నారు. నెల్లూరులో 1,33,365 కార్డులు, శ్రీకాకుళంలో 1,24,693 కార్డులు, విశాఖపట్నంలో 2,30,908 కార్డులు, విజయనగరంలో 81,197, పశ్చిమ గోదావరిలో 2,04,664, కడపలో 1,32,742 రేషన్ కార్డులు అందజేసినట్లు ఆమె తెలిపారు.

**బియ్యానికి బదులు చిరు ధాన్యాలు...**

ప్రజారోగ్యానికి మరింత భద్రత కల్పించాలనే ఉద్దేశంలో సీఎం నారా చంద్రబాబునాయుడు బియ్యానికి బదులు చిరుధాన్యాలు అందించాలని ఆదేశించారని ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సూర్యకుమారి వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆసక్తి కలిగిన కార్డుదారులకు బియ్యానికి బదులు చిరుధాన్యాలైన రాగులు 3 కిలోలు, జొన్నలు 2 కిలోల చొప్పున ఈ ఏడాది అక్టోబర్ నుంచి అందజేస్తున్నామని సూర్యకుమారి ఆ ప్రకటనలో తెలిపారు.

**100 శాతం సంతృప్తి సాధిస్తాం..**

రేషన్ డిపోల పనితీరుపై ప్రజల సంతృప్తి స్థాయి 100 సాధిస్తామని మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సూర్యకుమారి స్పష్టం చేశారు. డీలర్ల పనితీరుపై ఇప్పటి వరకూ 81 శాతం మంది కార్డుదారులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మిగిలిన 19 శాతం కూడా సంతృప్తి సాధనకు కృషి చేస్తున్నామన్నారు. తూకములు సరిగ్గా ఉండాలని రశీదులు చెల్లించాలని డీలర్లను ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

## అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ : వైఎస్ జగన్

- రెండులక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- పింఛన్ కావాలంటే లంచం.. రేషన్ కావాలంటే లంచం
- శ్రీకాకుళం ఏడు రోడ్ల బహిరంగ సభలో వైఎస్ జగన్
- జనసంద్రంగా మారిన ఏడు రోడ్ల కూడలి

**రాజధాని వార్తలు, శ్రీకాకుళం :** అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 316వ రోజు



శనివారం శ్రీకాకుళం పట్టణం ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఏడు రోడ్ల కూడలిలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన అశేష వచ్చే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్, జనసేనాలను నమ్మొద్దని, గత ఎన్నికల్లో దారుణంగా మోసం చేశారని, వైఎస్సార్ కాంగ్రెస్‌ను గెలిపించాలని, ప్రత్యేక హోదా సాధనకు కృషి చేద్దామని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సభలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**అభివృద్ధిలో శ్రీకాకుళం లాస్ట్..**

'సీట్లు తీసుకోవడంలో టీడీపీకి శ్రీకాకుళం నెం.1, కానీ అభివృద్ధిలో మాత్రం చివరిస్థానంలో ఉంటుంది. 2004లో తమ నిర్ణయాన్ని మార్చుకున్న ఇక్కడి ప్రజలు ఆ దివంగత నేత వైఎస్‌రాజశేఖర్ రెడ్డిని గెలిపించారు. అప్పుడు జరిగిన అభివృద్ధిని చూసి మళ్లీ అదే నేతపై నమ్మకంతో 2009లో 10 స్థానాలకు 9 స్థానాలను గెలిపించారు.

**పెండింగ్ పనులను పూర్తి చేస్తాం..**

గత 55 ఏళ్లుగా వంశధార ప్రాజెక్టుపై ఒడిశాతో సమస్య ఉంది. ఏనాడు చంద్రబాబు ఈ సమస్యను తీర్చడానికి ప్రయత్నించలేదు. కానీ దివంగత నేత వైఎస్సార్ సీఎం అయిన తరువాత న్యాయపరమైన చిక్కులను తొలగించి వంశధార ప్రాజెక్ట్ చేపట్టారు. రూ.930 కోట్లు కేటాయించి దాదాపు రూ.700 కోట్లు ఖర్చు చేసి వంశధార ప్రాజెక్ట్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసే ప్రయత్నం చేశారు. కానీ తప్పుడు అంచనాలతో ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ.470 కోట్లకు పెంచేసిన చంద్రబాబు తన బినామీ సీఎం రమేశ్ రిత్విక్ కంపెనీకి పనులు అప్పగించారు. నాలుగేళ్లలో పనులు అంగుళం కూడా ముందుకు సాగలేదు. అధికారంలోకి రాగానే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నాను.

మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తున్నారు. బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏడు ప్రధాన దేవాలయాల్లో పారిశుద్ధ్య పనుల కాంట్రాక్ట్‌ను చంద్రబాబు తన బినామీ భాస్కర్‌నాయుడుకు అప్పగించారు. నాలుగు రెట్లు అదనంగా పెంచి కమీషన్లు దండుకుంటున్నారు. పింఛన్ కావాలంటే లంచం.. రేషన్ కావాలంటే లంచం.. మరుగుదొడ్లు కావాలన్నా జన్మభూమి కమిటీకి లంచం ఇవ్వాల్సిందే.' అని వైఎస్ జగన్ చంద్రబాబు పాలనపై ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే నవరత్నాలతో అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటామని స్పష్టం చేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్టు విజేతలు వీరే



**రాజధాని వార్తలు, తుళ్ళూరు :** జనవిజ్ఞాన వేదిక తుళ్ళూరు శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతలకు బహుమతులు అందజేశారు. తుళ్ళూరులోని కేవీఆర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండలస్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో తుళ్ళూరు, మందడం గ్రామాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగుమాధ్యమంలో జరిగిన పోటీల్లో కేవీఆర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన వెంకటసాయి దుర్గ, సీహెచ్ మధుబాబు, నాగభవానీలు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆంగ్లమాధ్యమంలో తుళ్ళూరు మేరీమాత ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.లక్ష్మి, ఎన్.శివభాగ్యశ్రీ బి.కృష్ణసత్య సాయిరాం, మందడం గ్రామంలోని గోల్డెన్‌రూల్ ఆంగ్లమాధ్యమ ఉన్నతపాఠశాలకు చెందిన పి.వసంత, టి.నవ్యశ్రీ, కే.సందీప్‌లు మొదటిస్థానాల్లో నిలిచారు. ఈనెల 15,16 తేదీల్లో గురజాలలో జరిగే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టుకు వీరు అర్హత సాధించారని జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి వి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.అరుణకుమార్, జకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




**కె. హనుమంతరావు మెమోరియల్ 5వ రాష్ట్ర స్థాయి జూనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పత్తిపాటి పుల్లారావు**

# గుంటూరులో రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్

**ప్రారంభించిన హైకోర్టు జడ్జి జస్టిస్ వి.రామసుబ్రమణియన్**

**రాజధాని వార్తలు, గుంటూరు :** రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ అమరావతి శాఖను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామ సుబ్రమణియన్ గుంటూరులో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రానికి సంబంధించిన కేసులను సికింద్రాబాద్‌లోని రైల్వే క్లెయిమ్ ట్రిబ్యునల్‌లో పరిష్కరించేవారని, ఈ బెంచ్‌ను గుంటూరులో ప్రారంభించటంతో బాధితులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ బెంచ్, న్యూఢిల్లీ జస్టిస్ కె.కన్నన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొత్తం 22 ట్రిబ్యునళ్లు ఉన్నాయని, అందులో 33 వేల కేసులు విచారణలో ఉన్నాయని తెలిపారు. క్లెయిమ్‌లను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ అమరావతి బెంచ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ కేసుల ఒత్తిడిని తగ్గించేందుకు అమరావతి బెంచ్ గుంటూరులో ఏర్పాటు చేశామన్నారు. ఇందులో విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లకు సంబంధించిన కేసుల విచారణ ఉంటుందని, సికింద్రాబాద్ బెంచ్ నుంచి అమరావతి బెంచ్‌కు 1,670 కేసులు బదిలీ చేస్తామని వెల్లడించారు.


# ఆకలేస్తే .. డ్రోన్ సర్వీసులు



**న్యూఢిల్లీ :** ఆకలేసిందంటే ఇదివరలో అమ్మను అడిగేవాళ్లం. ఆపై లేటవుతుందనుకుంటే హోటళ్లకు వెళ్లేవాళ్లం. ప్రస్తుతం హోం డెలివరీలతో మనం ఆర్డర్ ఇచ్చిన వాటిని ఇంటికే ఇచ్చి వెళుతున్నారు. అయితే ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది కాబట్టి ఇకపై డ్రోన్లు ఆసేవలను అందిస్తాయి. జొమాటో ఫుడ్ డెలివరీ సర్వీస్ ఇక నుంచి డ్రోన్‌ల ద్వారా మీరు ఆర్డర్ చేసిన పిజ్జాలు లేదా ఇతర ఆహార పదార్థాలు మీ వద్దకు వస్తాయి! జొమాటో డ్రోన్ సర్వీస్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు జొమాటో ఒక ప్రకటన చేసింది. లక్నోకు చెందిన స్టార్టప్ టెక్ ఈగల్ ఇన్నోవేషన్‌ను కొనుగోలు చేసినట్లు జొమాటో వెల్లడించింది. దీనిని ఎంతకు కొనుగోలు చేసింది చెప్పలేదు. భారత్‌లో డ్రోన్‌లతో ఆహార పదార్థాల డెలివరీ కోసం దీనిని తీసుకున్నట్లు చెప్పారు. టెక్ ఈగల్ సహకారం ఆర్డర్ చేసిన ఆహార పదార్థాలను హైబ్రిడ్ మల్టీ రోటర్ డ్రోన్‌ల ద్వారా మరింత వేగంగా డెలివరీ చేసేందుకు టెక్ ఈగల్ సహకారం ఉంటుందని జొమాటో వెల్లడించింది. టెక్ ఈగల్ సంస్థను ఎంతకు కొనుగోలు చేసింది, అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించలేదు. ప్రాథమిక దశలో ఉన్నాం టెక్ ఈగల్ సంస్థ కొనుగోలు, డ్రోన్ డెలివరీపై జొమాటో ఫౌండర్ అండ్ సీఈవో దీపిందర్ గోయల్ మాట్లాడుతూ... ఏరియల్ ఇన్నోవేషన్ (డ్రోన్లతో డెలివరీ) విషయంలో ప్రస్తుతం ప్రాథమిక దశలో ఉన్నామని, రేపటి కోసం అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఆన్ లైన్ ద్వారా ఆహార పదార్థాలు ఆర్డర్ చేసే వారు ముందు ముందు డ్రోన్ ద్వారా సరఫరాను చూడవచ్చునని చెప్పారు. ఫుడ్ డెలివరీ రోబోట్ ఇండస్ట్రీ వేగంగా పుంజుకుంటోందని, భవిష్యత్తులో దీని అవసరం ఆవశ్యమని భావిస్తున్నామని ఆయన చెప్పారు. తమ ఫుడ్ డెలివరీ వ్యాపారం మొత్తం ఆదాయంలో 65 శాతం కలిగి ఉందని ఆయన చెప్పారు. లక్నోకు చెందిన టెక్ ఈగల్ కాగా, టెక్ ఇగల్ లక్నోలో ఓ స్టార్టప్ కంపెనీ. టీ డెలివరీకి ఇది ఏకంగా డ్రోన్ తయారు చేసింది. టీ ఆర్డర్ చేస్తే చాలు డ్రోన్ గాలిలో ఎగురుకుంటూ వచ్చి వేడి వేడి టీని మీ చేతికి ఇస్తుంది. ఇప్పుడు జొమాటో కూడా దానిని తీసుకొని అదే దారిలో నడుస్తోంది.

# మూడు మతాల పవిత్రక్షేత్రం 'యెరుషలేం'





యెరుషలేం లేదా జెరుసలేంగా పిలువబడే మధ్య ఆసియాలోని ఈ నగరం అతిపురాతనమైంది. అంతేకాదు ఇస్లాం, క్రైస్తవం, యూదు మతాలకు పవిత్ర క్షేత్రం కూడా. దీన్ని గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే ఖచ్చితంగా చరిత్రలోకి వెళ్లవలసిందే. బైబిల్‌లోనే ఫిలిష్తీయులు (పాలస్తీనా) ఇజ్రాయిల్ వారికి మధ్య యుద్ధాలు జరిగినట్లు ఉంది. మొదట అక్కడ యూదులు మాత్రమే ఉండేవారు. వారు ఆది దైవమైన యోహెూవా దేవుడినే నమ్మి ఆరాధించేవారు. ఆపై యొహెూవా దేవుడి కుమారుడుగా క్రీస్తు మానవజన్మ మెత్తి వారి పాపాల నిమిత్తం సిలువపై మృతి చెందారని నమ్మిన వారంతా క్రిస్టియన్లుగా మారగా,ఆపై వచ్చిన ముస్లిం మతం కూడా ఇక్కడే ఉద్భవించడంతో ఈ స్థలం అత్యంత పవిత్రం అయింది. ఈ మొత్తంమీద ఈ మూడు మతాల ప్రార్థనా వ్యవహారాలు, వేశభాషలు దాదాపుగా ఒకేవిధంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో జెరూసలెం తమ రాజధాని అని ఎప్పటి నుంచో ఇజ్రాయిల్ చెబుతూ వస్తోంది. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ప్రకటించారు కూడా.. దీంతో పాలస్తీనాతోపాటు ముస్లిం దేశాలు, అమెరికా మిత్ర దేశాలన్నీ అమెరికాపై మండిపడుతున్నాయి.

ప్రపంచంలోని అతి పురాతనమైన నగరాలలో జెరూసలెం ఒకటి. ఈ నగరాన్ని హిబ్రూ భాషలో దీన్ని 'యేరుసలాయిం' అంటున్నారు. అరబిక్‌లో 'అల్ కుద్' అని పిలుస్తున్నారు. శతాబ్దాల పాటు దండయాత్రలకు, దాడులకు గురయింది. ఈ నగరాన్ని జయించిన వారు ఎన్నోసార్లు ధ్వంసం చేశారు. పూర్తిగా నేలమట్టం చేశారు. అనేక సార్లు నిర్మించారు. జెరూసలెం మట్టిలోని ఒక్కో పొర ఒక్కో చరిత్రకు సాక్ష్యంగా ఉన్నాయి. ఇక్కడ నివసిస్తున్న భిన్న మతాల ప్రజల మధ్య ఉన్న అంతరాల ఉన్నా..వీరందరినీ కలిపి ఉంచే ఏకైక సూత్రం జెరూసలెం పవిత్రతే. క్రైస్తవులు, ముస్లింలు, యూదులు, ఆర్మేనియన్లకు చెందిన ఎన్నో చారిత్రక కట్టడాలు జెరూసలెం పాత నగరంలో ఉన్నాయి. ఇవన్నీ ఇరుగుపొరుగు వారిలా కలిసి ఉంటాయి.


– బోస్

## వెయిలింగ్ వాల్



యూదులకు 'వెయిలింగ్ వాల్' ఎంతో పవిత్రమైనది. మౌంట్ మోరియా చుట్టూ ఉన్న నాలుగు గోడల్లో ఇది ఒకటి.రెండో యూదు మందిరాన్ని ఇక్కడే నిర్మించారు.మందిరంలోని అంతర్భాగాన్ని యూదులు 'అతి పవిత్ర ప్రదేశం' (హెూలీ ఆఫ్ హెూలీస్)గాభావిస్తారు.దేవుడు లోకాన్ని సృష్టించేటప్పుడు తొలి రాయిని ఈ గోడ వద్దే వేసినట్లు యూదులు నమ్ముతారు. దేవుడి ఆదేశం ప్రకారం అబ్రహాం తన కుమారుడు ఇసాక్‌ను ఈ గోడ వద్దే బలి ఇచ్చేందుకు సిద్ధం చేసినట్లు యూదులు విశ్వసిస్తారు.ముస్లింలు పవిత్రంగా భావించే డోమ్ ఆఫ్ ది రాక్ తమ మత కట్టడంగా చాలా మంది యూదులు భావిస్తారు. అదే అసలైన 'అతి పవిత్ర ప్రదేశం' (హెూలీ ఆఫ్ హెూలీస్)గా నమ్ముతున్నారు. వెయిలింగ్ వాల్‌కు దగ్గర్లోనే ఈ డోమ్ ఆఫ్ ది రాక్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదులు ప్రతి ఏడాది ఇక్కడకు వస్తారు. తమ వారసత్వాన్నిగుర్తు చేసుకుంటారు. ఏది ఏమైనా అందరం ఇక్కడి వారమే అని కలసి మెలసి ఉంటే శాంతి సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయి.

## హెూలీ సపుల్కా చర్చి..



క్రైస్తవులకు అతి పవిత్రమైన కట్టడాలలో హెూలీ సపుల్కా చర్చి ఒకటి. బైబిల్ ప్రకారం ఏసు క్రీస్తు జీవిత చరిత్రకు ఈ ప్రాంతానికి విడదీయరాని సంబంధం ఉంది. క్రీస్తు శిలువ, మరణం, పునరుత్థానం వంటివి దీనితో ముడిపడి ఉన్నాయి.ఇక్కడి కల్వరి పర్వతంపై క్రీస్తును శిలువ వేసారన్నది క్రైస్తవుల విశ్వాసం.మరణం తరువాత ఈ చర్చి ప్రాంతంలోనే క్రీస్తు పునరుత్థానం చెందినట్లు క్రైస్తవులు నమ్ముతారు.ప్రపంచవ్యాప్తంగా లక్షలాది క్రైస్తవులు ప్రతి ఏడాది ఇక్కడి క్రీస్తు సమాధిని దర్శించుకుంటారు.

## అల్ అక్సా మసీదు



జెరూసలెంలో ముస్లింలకు రెండు పవిత్రమైన కట్టడాలు ఉన్నాయి. ఒకటి డోమ్ ఆఫ్ ది రాక్. రెండోది అల్ అక్సా మసీదు. మక్కా నుంచి జెరూసలెం చేరుకున్న మహమ్మద్ ప్రవక్త ఈ మసీదులోనే ప్రార్థనలు చేశారనేది వారి విశ్వాసం.ఈ మసీదు కొన్ని అడుగుల దూరంలో డోమ్ ఆఫ్ ది రాక్ ఉంటుంది. ఇక్కడి నుంచే మహమ్మద్ ప్రవక్త స్వర్గానికి పోయాడని వారు నమ్ముతారు.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ ప్రాంతానికి వస్తుంటారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో ప్రతి శుక్రవారం వేలాది ముస్లింలు ఇక్కడ ప్రార్థనలు చేస్తారు.

## హ్యాపీనెస్ట్ మలివిడత బుకింగ్

**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధానిలో సీఆర్డీయే నిర్మించనున్న హ్యాపీనెస్ట్‌లోని 900 ఫ్లాట్లకు ఈ నెల 10వ తేదీన ఆన్‌లైన్ బుకింగ్ జరగనుంది. ప్రక్రియపై అవగాహన సదస్సులు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఈ ఫ్లాట్లను బుక్ చేసుకోవాలనుకునే వారి సౌకర్యార్థం విజయవాడలోని తన ప్రధాన కార్యాలయంలో సీఆర్డీయే అవగాహనా సదస్సును జరిపారు. ఈ సదస్సుల్లో సీఆర్డీయే ఎకనమిక్ డెవలప్‌మెంట్ విభాగపు డైరెక్టర్ వై.నాగిరెడ్డి, ఫండ్స్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ ఎం.విజయ్‌ప్రతాప్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఇన్‌ప్రాస్ట్రక్చర్ అసిస్టెంట్ మేనేజర్ పి.అజయ్‌బాబు, స్టాటిస్టీషియన్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్. సీబీఆర్ఈ ప్రతినిధి ప్రమోద్ ప్రభృతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీల్లో ఆంధ్రాకు ప్రథమ స్థానం

### సైకత శిల్పాల పోటీల్లో విజేత విజయవాడ వాసి



అంతర్జాతీయ సైకత శిల్పాల పోటీల్లో విజే బాలాజీని అభినందిస్తున్న రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు విజయభాస్కర్

Department of Language and Culture
భాష సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్

**రాజధాని వార్తలు, విజయవాడ :** ఒడిశా పర్యటక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 5 వరకు కోణార్క్ సముద్రతీరంలో నిర్వహించిన అంతర్జాతీయ సైకత శిల్పాల పోటీల్లో విజయవాడకు చెందిన బాలాజీ వరప్రసాద్ ప్రథమ బహుమతి సాధించారు. సుమారు 30 దేశాల నుంచి 103 మంది కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో విజయవాడకు చెందిన బాలాజీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించారు. రోజుకు ఒక అంశం చొప్పున మొత్తం ఐదు రోజుల పాటు ఐదు విభిన్న అంశాల్లో బాలాజీ రూపొందించిన సైకతశిల్పాలకు ప్రథమస్థానం లభించింది. తద్వారా రాష్ట్రం నుంచి ఈ బహుమతి పొందిన తొలి వ్యక్తిగా బాలాజీ రికార్డు సాధించారు.

## ప్రవాసులకు ఓటు హక్కుపై రాజ్యసభలో బిల్లు

**రాజధాని వార్తలు, విజయవాడ :** ప్రవాసులకు ఓట్ హక్కుపై త్వరలో రాజ్యసభలో జరిగే శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశబెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే లోక్ సభ లో ఆమోదం పొందింది. దీని కోసం ప్రవాసులు Form 6A అప్లికేషన్ ని ఫిల్ చేసి ఓట్ వేసుకోవచ్చు. Fill your Form 6A application at https://www.nvsp.in/Forms /Forms/ form6A

## ఉచిత అంతర్జాతీయ నైపుణ్య శిక్షణ

**రాజధాని వార్తలు, విజయవాడ :** ఏపీ ఎన్నార్టీ ఆధ్వర్యంలో ఉచిత అంతర్జాతీయ నైపుణ్య శిక్షణ మరియు విదేశీ ఉపాధి కల్పనా శిబిరం త్వరలో అమరావతి రాజంపేట లలో ప్రారంభం కానుంది.ఇందులో భాగంగా కొన్ని కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 3 నెలల శిక్షణ,ఉచిత భోజనం మరియు వసతి కల్పించనున్నారు. కోర్సు వివరాల కొరకు ఈ లింక్ ని సంప్రదించండి https://www.apnrt.com/apisdc

### రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్

| సంస్థ | బీజేపీ | కాంగ్రెస్ | ఇతరులు |
|---|---|---|---|
| ఇండియాటుడే - యాక్సిస్ | 55-72 | 119-141 | 4-11 |
| టైమ్స్ నౌ - సీఎన్ఎక్స్ | 85 | 105 | 9 |

### ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్

| సంస్థ | బీజేపీ | కాంగ్రెస్ | ఇతరులు |
|---|---|---|---|
| టైమ్స్ నౌ - సీఎన్ఎక్స్ | 46 | 35 | 9 |
| రిపబ్లిక్ - సీఓటర్ | 35-43 | 40-50 | 3-7 |
| న్యూస్ నేషన్ | 38-42 | 40-44 | 4-12 |
| ఇండియా టీవీ | 42-50 | 32-38 | 7-11 |

### మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్

| సంస్థ | బీజేపీ | కాంగ్రెస్+ | ఇతరులు |
|---|---|---|---|
| రిపబ్లిక్ - జన్ కీ బాత్ | 108-128 | 95-115 | 7 |
| టైమ్స్ నౌ - సీఎన్ఎక్స్ | 126 | 89 | 15 |
| ఇండియా న్యూస్ | 106 | 112 | 12 |
| ఇండియా టుడే - యాక్సిస్ | 102-120 | 104-122 | 4-11 |
| రిపబ్లిక్ - సీఓటర్ | 90-106 | 110-126 | 6-22 |
| ఏబీపీ | 94 | 126 | 10 |

# 11న ప్రజాతీర్పు వెల్లడి

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పప్పులో కాలు వేయగా, ప్రస్తుతం చంద్రబాబు మాట విని దెబ్బతిన్నామే అని వగయవచ్చు.

### ఈవీఎంల్లో నేతల భవిత

ఐదురాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎన్నికల అనంతరం పేరుపొందిన సంస్థలన్నీ ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశాయి. మధ్యప్రదేశ్‌లో హెూరాహెూరీ, రాజస్థాన్ కాంగ్రెస్ ఆధీనంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్స్ సూచిస్తున్నాయి. చత్తీస్‌గఢ్‌లో బీజేపీ–కాంగ్రెస్ హెూరాహెూరీగా తలపడుతుండగా, మిజోరంలో బీజేపీ ఖాతా తెరిచేసూచనలు కనిపించడం లేదు. అన్ని పోల్స్‌లోనూ తెలంగాణలో టీఆర్ఎస్‌దే పైచేయి అని చెబుతున్నప్పటికీ లగడపాటి రాజగోపాల్ మాత్రం ప్రజాకూటమిదే విజయమని, బీజేపీ పుంజుకోనున్నదని చెబుతున్నారు. అయితే టీఆర్ తరపున లగడపాటి రాజ్‌గోపాల్ భార్య లగడపాటి పద్మ మాత్రం అచ్చం టీఆర్ఎస్ నాయకురాలి మాదిరి ఆ రంగు వస్త్రాలతోనే ఖైరతాబాద్‌లో దానం నాగెందర్ తరపున ప్రచారం చేశారు. తెలుగు సినీ ప్రముఖులంతా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆంధ్రలోనూ కేసీఆర్ అభిమానులున్నారని చెప్పడానికి కేసీఆర్ విజయవాడ కనకదుర్గమ్మ కొండకు వచ్చినప్పుడు ఆయనకు స్వాగతం చెబుతూ అనేక ఫ్లెక్సీలు వెలిసిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల వేళ

కాకినాడకు చెందిన దూసర్లపూడి రమణ కేసీఆర్ విజయం సాధించాలని అన్నవరం సత్యనారాయణస్వామికి 100 కొబ్బరి కాయలు కొట్టారు. గోదావరిజిల్లాకు చెందిన వ్యక్తి కేసీఆర్ విజయం కాంక్షిస్తూ తన నాలుకను కోసుకొని హుండీలో వేయగా, స్థానికులు ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అన్నింటికన్నా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టిన ఎన్నికల స్థానంగా కూకట్ పల్లి గురించి చెబుతున్నారు. ఇక్కడ ఓటుకు రూ.3000 నుంచి 5000 వరకు ఖర్చుపెట్టారని చెబుతున్నారు. చంద్రబాబు మేనకోడలు, కీ.శే. హరికృష్ణ కుమార్తె సుహాసిని ఈ స్థానంలో పోటీలో ఉండటంతో సీఎం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇదేసమయంలో ఆమె ఎన్నికల గెలుపుకోసం ఆమె బాబాయ్, సినీ నటుడు బాలకృష్ణ



బాధ్యత తీసుకున్నారు. సుహాసిని సోదరులైన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రాములు ప్రచారం చేస్తారని తెలుగుదేశం అనుకూల పత్రికలు ఎంతగా ప్రచురించినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. కూకట్ పల్లిలోని ఒక సామాజిక వర్గానికిచెందిన ఇద్దరు ఫోన్‌లో మాట్లాడుకుంటూ ఇతర సామాజిక వర్గాలకు ఎలా గేలం వేస్తున్నారో..ఆ సామాజిక వర్గ అహంభావం, ఎదుటివారిపై వారికున్న చులకన భావం వైరల్ అయింది.విదేశాల్లో షూటింగ్‌లో ఉన్నారన్న ఎన్టీఆర్ తన తల్లి, భార్యతో కలసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకుని ప్రజలకు ఓటు ప్రాధాన్యత తెలిపారు.

### టీఆర్ఎస్ బలాబలాలు

టీఆర్ఎస్‌కు ఉత్తర తెలంగాణాలో పట్టు ఎక్కువగా ఉంది. తెలంగాణలో మొత్తం 119 సీట్లు ఉండగా, ఇప్పటివరకు టీఆర్ఎస్ ఒక్కసారైనా నెగ్గిన స్థానాలు 70 ఉండగా,అసలు జెండా ఎగురవేయని సీట్లు 49 ఉన్నాయి.గత ఎన్నికల్లో హైదరాబాద్ , రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.దక్షిణ తెలంగాణాలో మొత్తం 75 స్థానాల్లో 27 సీట్లకే పరిమితమైంది. మజ్లిస్ ప్రాబల్యం గల ఏడు ప్రాంతాలను వదిలి42 స్థానాల్లో ముందుకెళుతున్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్,జూబ్లీ హిల్స్,సనత్ నగర్,మలక్‌పేట, అంబర్‌పేట, నాంపల్లి, కంటోన్మెంట్, కార్వాన్, గోషామహల్, చార్మినార్, చాంద్రాయణ గుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురా, రంగారెడ్డి జిల్లాల్లోని చేవేళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, పరిగి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, ఉప్పల్ ఇబ్రహీంపట్నం, మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి, గద్వాల, అలంపూర్, కల్వకుర్తి, కొడంగల్, నారాయణపేట, మక్తల్, ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట భద్రాచలం, పినపాక, ఇల్లందు, వైరా,ఖమ్మం మధిర, నల్లగొండ జిల్లాల హుజూరానగర్, కోదాడ, నల్లగొండ, దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాల గూడల్లో ఒక్కసారి కూడా టీఆర్ఎస్ గెలవలేదు. వరంగల్ జిల్లా పాలకుర్తి, డోర్నకల్, ఆదిలాబాద్ లోని నిర్మల్, మెదక్ నుంచి జహీరాబాద్, కరీంనగర్‌లోని జగిత్యాల స్థానాలు నెగ్గితే ఈ మూడు జిల్లాల్లో టీఆర్ఎస్ కనీసం ఒక్కసారి అయినా గులాబీ జెండా ఎగురవేసినట్లు అవుతుంది.

### ప్రిపోల్ – ఎగ్జిట్ పోల్ ప్రాధాన్యం

ఎలక్షన్లకు ముందు సర్వేలు హడావిడి చేస్తే.. పోలింగ్ ముగిశాక ఎగ్జిట్ పోల్స్ సందడి చేస్తున్నాయి. ఓటర్లు ఎవరికి పట్టం కట్టారు. విజయం ఎవరిని వరించనుంది. అధికారంలోకి ఎవరొస్తారు. ఇలాంటి ప్రశ్నల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ ఆసక్తికరంగా మారాయి. ఈనెల 11న వచ్చే ఫలితాల కోసం ఎదురుచూసే జనాలకు ఈ ఎగ్జిట్ పోల్స్ ఉత్కంఠ కలిగిస్తున్నాయి. ఈక్రమంలో అసలు ఎగ్జిట్ పోల్స్ ఎలా నిర్వహిస్తారు? ప్రిపోల్స్ కు ఎగ్జిట్ పోల్స్ కు తేడా ఏమిటో తెలుసుకుందాం. ఎన్నికల్లో భాగంగా ఆయా సంస్థలు ప్రిపోల్స్, ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తుంటాయి. ప్రిపోల్స్ ను ఎలక్షన్లకు ముందుగా చేపట్టి, ఆయా పార్టీలకు ఎన్ని సీట్లు వస్తాయో అంచనా వేస్తారు. దీనికోసం నియోజకవర్గాల వారీగా కొంతమంది ఓటర్లను గుత్తంగా ఎంచుకొని వారితో మాట్లాడి ఏ పార్టీకి విన్నింగ్ ఛాన్స్ ఉందనే విషయం తెలుసుకొని సర్వేల్లో వెల్లడిస్తారు. అయితే ఎగ్జిట్ పోల్స్ ఓటింగ్ జరిగేటప్పుడు నిర్వహిస్తారు. సెలెక్ట్ చేసిన పోలింగ్ కేంద్రాలకు ప్రతినిధులను పంపి ఎక్కువమంది ఏ పార్టీకి ఓటు వేస్తారో ఒక అంచనాకు వస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సేకరించిన సమాచారంతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో ప్రకటిస్తారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల నాడిని పసిగట్టి ఆయా పార్టీలు గెలిచే సీట్లను ప్రిపోల్స్ ప్రకటిస్తాయి. అయితే అభ్యర్థులను ప్రకటించకముందే సర్వేలు చేయడం, ఓటింగ్ నాటికి చాలాముందుగా ప్రిపోల్స్ నిర్వహించడం చేస్తుంటారు. అంటే ప్రిపోల్స్ లో ఎవరిదైతే అభిప్రాయం తీసుకుంటారో వారు అప్పటికీ ఏ పార్టీకి ఓటు వేయాలో నిర్దిష్ట నిర్ణయం తీసుకోకపోవచ్చనే భావన ఉంది. మరో ముఖ్యవిషయం ఏంటంటే.. ఎప్పుడో జరిగే ఎన్నికలకు అప్పుడు తమ తీర్పు చెప్పే ఓటర్లు అసలు పోలింగ్ సమయానికి ఓటు వినియోగించుకుంటారా అనేది ప్రశ్నార్థకమే. అందుకే ఎగ్జిట్ పోల్స్ ఆసక్తికరంగా మారుతాయి. ఓటు వేసి బయటకు వచ్చిన వ్యక్తులతో మాట్లాడటం, ఏ పార్టీకి ఓటు వేశారో తెలుసుకోవడం లాంటి అంశాలు కచ్చితమైన ఫలితాలు ఇస్తాయనే ఒక నమ్మకం ఉండటంతో ఎగ్జిట్ పోల్స్ ప్రాధాన్యత సంతరించుకుంటాయి. అంతేగాకుండా ఓటింగ్ శాతం కూడా ఎగ్జిట్ పోల్స్ సమయంలో పరిగణనలోకి తీసుకుంటారు. పోలింగ్ ముగిసిన వెంటనే రెండు మూడు గంటల పాటు ఎగ్జిట్ పోల్ ట్రెండ్ నడుస్తుంటుంది. ఆయా సంస్థలు ప్రకటించే ఎగ్జిట్ పోల్స్ భిన్నంగా ఉంటాయి. ఒక పార్టీకి 100 స్థానాలు వస్తాయని ఒక సంస్థ చెబితే.. మరో సంస్థ 70–80 సీట్లు వస్తాయని ప్రకటిస్తుంది. దీంతో ఎగ్జిట్ పోల్స్ చర్చానీయాంశంగా మారుతాయి. అయితే కొన్ని పేరున్న సంస్థలు వెలువడించే ఎగ్జిట్ పోల్స్ మాత్రం వాస్తవానికి దగ్గరగా ఉంటాయి.



ప్రముఖ చలనచిత్ర సినీనటి సావిత్రి గారి 83వ జయంతిని పురస్కరించుకొని గుంటూరులోని నాజ్ సెంటర్ సర్కిల్ వద్ద గల సావిత్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, దాసరి కల్చరల్ అకాడమీ, కళా దర్బార్ వ్యవస్థాపక అధ్యక్షులు పొత్తూరి రంగారావు తదితరులు

- కిరణ్ కుమార్ గుంటూరు



గుంటూరు కొరటిపాడులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలు, శ్రీదేవి తదితరులు

NRT
AP Non Resident Telugu Society
OFF CAMPUS PLACEMENT DRIVE
10TH & 11TH Dec 2018 at 10 AM - 5 PM
for
Non Engineering Graduates 2016, 17 & 18 Passed out's

IND CONSULTING
Grauduates & MBA
Trainee Team Lead - INR 20,000 (7 Positions)
QC Associate - INR 15,000 (11 Positions)
Associate - INR 13,000 (51 Positions)
Job Location : Vijayawada

PhyCARE Solutions
Pharma Graduates
Medical Coding - INR 10,500 (100 Positions)
AR - Account Receivables - INR 10,500 (60 Positions)
Job Location : Vijayawada

INTERVIEW
APNRT Society, 4th Floor, NH16 Service Road, Near Pathuru Junction, Tadepalli.
info@apnrt.com /APNRT
www.apnrt.com /APNRTOfficial
24/7 APNRT హెల్ప్ లైన్ +91 863 234 0678 +91 85000 27678

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com